# బీఆర్‌ఎస్‌కు మరింత బలం

■ గులాబీతీర్థం పుచ్చుకున్న రావుల చంద్రశేఖర్‌రెడ్డి



రావుల చంద్రశేఖర్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

కొత్తకోట, అక్టోబర్ 20 : టీడీపీ మాజీ పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్‌రెడ్డి హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌లో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. రావుల వనపర్తి నియోజకవర్గం నుంచి 1994, 2009లో ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1994 సంవత్సరంలో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ చీఫ్‌గా పనిచేశారు. 2002 నుంచి 2008 వరకు రాజ్యసభ సభ్యుడిగా పనిచేశారు. 2014లో టీడీపీ తరఫున పోటీ చేసి ఓటమి పాలయ్యారు. కొత్తకోట మండలం కానాయపల్లి సర్పంచుగా పని చేసిన ఆయన దేవరకద్ర నియోజకవర్గంలోని దేవరకద్ర, అడ్డాకుల, భూత్పూర్, కొత్తకోట మండలాల్లో మంచి పట్టు ఉంది. దీంతో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డికి మరింత బలాన్ని చేకూరింది. మండలంలోని కానాయపల్లి గ్రామ వాసి రావుల చంద్రశేఖర్‌రెడ్డి బీఆర్‌ఎస్ పార్టీలో చేరగా, ప్రజలంతా ఆయన వైపే ఉన్నారు. గ్రామంలో 6వేల జనాభా కలిగి ఉండగా, మొత్తం 3వేల ఓటర్లు ఉన్నారు. కేవలం ఇతర పార్టీ నాయకులు సింగిల్ డిజిట్‌కే పరిమితమై ఉన్నారు. 99.9 శాతం ఓటర్లు రావుల వెంట ఉంటారు. మిగతా పార్టీలను వెళ్లలో లెక్కపెట్టవచ్చని గ్రామస్తులు భావిస్తున్నారు. మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన వెంటనే రావుల చంద్రశేఖర్‌రెడ్డికి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డికి, జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్, మాజీ జెడ్పీటీసీ విశ్వేశ్వర్, బాల్‌నారాయణ పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## నేడు బీఆర్‌ఎస్ విస్తృతస్థాయి సమావేశం

దేవరకద్ర, అక్టోబర్ 20 : నియోజకవర్గ కేంద్రమైన దేవరకద్రలో శనివారం ఉదయం 11గంటలకు బీఆర్‌ఎస్ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు మండల అధ్యక్షుడు జెట్టి నరసింహారెడ్డి శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి హాజరవుతారన్నారు. దేవరకద్ర, కౌకుంట్ల మండలాలకు చెందిన ఎంపీపీ, జెడ్పీటీసీ, సర్పంచులు, ఎంపీటీసీ, ముఖ్యనాయకులు, బీఆర్‌ఎస్ కార్యకర్తలు హాజరు కావాలన్నారు.

## కరాటే విద్యార్థులకు గ్రేడింగ్ టెస్టులు

కొత్తకోట, అక్టోబర్ 20 : పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో గాడ్స్ ఆన్ వారియర్స్ షోటోఖాన్ కరాటే ఆధ్వర్యంలో విద్యార్థులకు శుక్రవారం గ్రేడింగ్ టెస్టులు నిర్వహించినట్లు ఎస్‌కే నబీ తెలిపారు. గ్రేడింగ్ టెస్టుల్లో ప్రతిభ కనబర్చిన అనిత, యోగేశ్వరి గ్రీన్‌బెల్టు సాధించారు. వారికి మెమొంటోతోపాటు షీల్డులను అందజేశారు. కార్యక్రమంలో సాదిక్, జాఫర్, హరీఫ్, ఇంతియాజ్, మంజునాథ్, జశ్వంత్ చారి తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ నాయకుడు బీఆర్‌ఎస్‌లో చేరిక

మూసాపేట, అక్టోబర్ 20 : అడ్డాకుల మండల కేంద్రంలో సయ్యద్ అబ్దుల్‌వాజిద్ జెడ్పీటీసీ రాజశేఖర్‌రెడ్డి సమక్షంలో శుక్రవారం బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. అతడితోపాటు మరికొందరు బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిపై కేసు నమోదు

కొత్తకోట,అక్టోబర్ 20 : పట్టణంలోని లక్ష్మీనర్సింహ నర్సింగ్‌హోం పక్కన ఉన్న హోటల్లో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న నాటవెల్లి పెద్ద తండాకు చెందిన రాత్లావత్ రాజునాయక్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై మంజునాథ్‌రెడ్డి తెలిపారు. పట్టుబడిన మద్యం విలువ రూ.10వేలు ఉంటుందన్నారు.

## ఆకట్టుకున్న పౌరాణిక నాటక ప్రదర్శన

భూత్పూర్, అక్టోబర్ 20 : దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి శ్రీకృష్ణదేవరాయభారం పౌరాణిక నాటక ప్రదర్శన చేపట్టారు. ధర్మరాజు, అర్జునుడు, శ్రీకృష్ణుడు, దుర్యోధనుడు, భీముడు, నకులుడు, సహదేవుడు, అశ్వత్థామ, రజిని పాత్రలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.

# అభివృద్ధిని చూసే చేరికలు

■ ఎమ్మెల్యే ఆల వెంటేశ్వర్‌రెడ్డి

భూత్పూర్, అక్టోబర్ 20 : మండలంలోని తాటిపర్తికి చెందిన కాంగ్రెస్ నాయకుడు సాబిల్‌తోపాటు 10మంది నాయకులు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సమక్షంలో శుక్రవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ నేతృత్వంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్శితులై ఇతర పార్టీల నుంచి బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారన్నారు. 65ఏండ్ల అభివృద్ధి కేవలం పదేండ్లలోనే సాధించామని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటయ్య, బీఆర్‌ఎస్ నాయకులు పర్వతాలు, ముఖీద్, ఫసియొద్దీన్, రాములు తదితరులు పాల్గొన్నారు.



బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

# తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ



అడ్డాకులలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఆల మంజుల

మూసాపేట(అడ్డాకుల), అక్టోబర్ 20 : తెలంగాణ ఏర్పాటుతోనే మన తెలంగాణ సాంప్రదాయ పండుగలకు గుర్తింపు వచ్చిందని దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సతీమణి ఆల మంజుల అన్నారు. అడ్డాకుల సంతబజార్ ఆవరణలో శుక్రవారం మండల స్థాయి బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. జెడ్పీటీసీ రాజశేఖర్‌రెడ్డి, ఎంపీపీ నాగార్జునరెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆయా గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో మహిళలు తరలివచ్చారు. మహిళలతో కలిసి ఆల మంజుల బతుకమ్మ ఆడిపాడారు.

**మదనాపురంలో ..**

మదనాపురం, అక్టోబర్ 20 : మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో శుక్రవారం బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సతీమణి మంజుల హాజరై బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పద్మావతి, వైస్ ఎంపీపీ యాదమ్మ, మార్కెట్ చైర్మన్ శ్రావణ్‌కుమార్‌రెడ్డి, దేవరకద్ర నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు జయంతి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు యాదగిరి, ప్రధాన కార్యదర్శి మాసన్న, యూత్ అధ్యక్షుడు రాజ్‌కుమార్, ప్రచార కార్యదర్శి ప్రవీణ్‌రెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

## సరస్వతీదేవీ అలంకరణలో అమ్మవారు

దేవరకద్ర, అక్టోబర్ 20 : మండల కేంద్రంతోపాటు గ్రామాల్లో దేవీ శరన్నవరాత్రులు వైభవంగా కొనసాగుతున్నాయి. మండల కేంద్రంలోని పోచమ్మ దేవస్థానం, కన్యకా పరమేశ్వరీ ఆలయంతోపాటు అంబేద్కర్ కాలనీ, చౌదర్‌పల్లి, గోపన్‌పల్లి, లక్ష్మీపల్లి తదితర గ్రామాల్లో దుర్గాదేవిని శుక్రవారం భక్తులు సరస్వతీదేవీగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు.

**కొత్తకోటలో..**

కొత్తకోట, అక్టోబర్ 20 : పట్టణంలోని దేవీనవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కన్యకా పరమేశ్వరి మాతను సరస్వతీదేవీగా శుక్రవారం అలంకరించారు.

**భూత్పూర్‌లో..**

భూత్పూర్, అక్టోబర్ 20 : దేవీనవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం అమ్మవారు సరస్వతీదేవీగా దర్శనమిచ్చారు. అమిస్తాపూర్‌లోని జ్ఞాన సరస్వతి ఆలయంలో భక్తులు పెద్ద సంఖ్యలో పూజలు చేశారు. చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఆలయ అర్చకుడు రవికుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**లక్ష్మీదేవి అలంకరణలో..**

మదనాపురం, అక్టోబర్ 20 : దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు మండలంలో అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. మండల కేంద్రంలోని పెద్దమ్మవారిశాల, చిన్నమ్మవారి శాలలో ఆరవరోజు శుక్రవారం లక్ష్మీదేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.

# అభివృద్ధిని చూసి ఆదరించండి



మద్దిగట్లలో ఇంటింటి ప్రచారం చేస్తున్న ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి

భూత్పూర్, అక్టోబర్ 20 : నియోజకవర్గంలో ఆల వెంకటేశ్వర్‌రెడ్డి చేపట్టిన అభివృద్ధిని చూసి మరోసారి ఆదరించాలని ఆల మంజుల కోరారు. శుక్రవారం ఆమె మండలంలోని లంబడికుంట తండా, కొర్లోంపు తండా, ఏకులగట్టు తండా, చౌలతండా, ఏవీఆర్ తండా, తుల్జాభవాని తండాల్లో ముమ్మరంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తండావాసులను గత ప్రభుత్వాలు కేవలం ఓట్ల కోసమే వాడుకున్నాయని, ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తండాలను గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేసి గిరిజనులకే రాజ్యాధికారం ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీనివాస్‌రెడ్డి, సత్యనారాయణ, సర్పంచులు శ్రీనునాయక్, ఆంజనేయులు, మున్యానాయక్, బీఆర్‌ఎస్ నాయకులు రాముడునాయక్, గోపాల్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

**భూత్పూర్‌లో..**

మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డులో మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ విస్తృతంగా ప్రచారం చేశారు. ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి హయాంలోనే భూత్పూర్ మున్సిపాలిటీగా ఏర్పడిందని తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ నాగమ్మ, మాజీ సర్పంచ్ సత్తూర్ నారాయణగౌడ్, నాయకులు మురళీధర్‌గౌడ్, ప్రేమ్‌కుమార్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

**మద్దిగట్లలో..**

మండలంలోని మద్దిగట్లలో ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి ఎమ్మెల్యే ఆలకు ఓటు వేయాలని ప్రచారం చేశారు. పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టు ద్వారా నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తామన్నారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ అశోక్‌రెడ్డి, సర్పంచ్ ప్రియాంకరెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు రాంరెడ్డి, నర్సింహారెడ్డి, శేఖర్, శివయ్య, చెన్నయ్య, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

**లక్ష మెజార్టీతో గెలిపించాలి**

కొత్తకోట, అక్టోబర్ 20 : నియోజకవర్గ అభివృద్ధికి ఎంతగానో కృషి చేసిన ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని ఈ ఎన్నికల్లో లక్ష మెజార్టీతో గెలిపించుకుందామని జెడ్పీ వైస్‌చైర్మన్ వామన్‌గౌడ్ అన్నారు. కొత్తకోట మండలంలోని విలియంకొండ, మిరాసిపల్లి, పామాపురం, నాటవెల్లి గ్రామాల్లో జెడ్పీవైస్ చైర్మన్ జోరుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి చేసిన అభివృద్ధి, సంక్షేమం ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ గుంతమౌనిక, మున్సిపల్ చైర్‌పర్సన్ సుకేశిని, సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, మాజీ జెడ్పీటీసీ విశ్వేశ్వర్, ఉమ్మడి జిల్లాల అధికార ప్రతినిధి ప్రశాంత్, కౌన్సిలర్లు పద్మ, సంధ్య, కొండారెడ్డి, రాములుయాదవ్, రామ్మోహన్‌రెడ్డి, తిరుపతయ్య, ఖాజామైనొద్దీన్, కోఆప్షన్ సభ్యులు వహీద్, మిషేక్, సుజాత, శ్రీనుజీ, చంద్రకళ, లావణ్య, గోపాల్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.



కొత్తకోట : ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

**ఎమ్మెల్యే ఆల హ్యాట్రిక్ ఖాయం..**

దేవరద్ర, అక్టోబర్ 20 : నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఈసారి హ్యాట్రిక్ సాధించడం ఖాయమని బల్సుపల్లి సర్పంచ్ సరోజ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంతోపాటు మండలంలోని అన్ని గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సహకారంతో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఎంతో అభివృద్ధి చేశారన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు శంకర్, తిరుపతయ్య, ఆంజనేయులు, రాజు, మన్యంకొండ, లక్ష్మణ్, దాసు తదితరులు పాల్గొన్నారు.

**సంక్షేమ పథకాలే బీఆర్‌ఎస్‌కు బలం**

మూసాపేట, అక్టోబర్ 20 : సీఎం కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలే బీఆర్‌ఎస్ పార్టీకి బలమని జెడ్పీటీసీ ఇంద్రయ్యసాగర్ అన్నారు. శుక్రవారం మండలంలోని నిజాలాపూర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని భారీ మేజార్టీతో గెలిపించాలని కోరారు. అదేవిధంగా మూసాపేట, సంకలమద్ది, వేముల, జానంపేట, నందిపేట, కొమిరెడ్డిపల్లి, చక్రాపూర్, తుంకినీపూర్, అచ్చాయిపల్లి, పోల్కంపల్లి తదితర గ్రామాల్లో బీఆర్‌ఎస్ పార్టీ శ్రేణులు ఎమ్మెల్యే ఆల వెంటేశ్వర్‌రెడ్డి చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు.

**అడ్డాకులలో..**

మూసాపేట (అడ్డాకుల), అక్టోబర్ 20 : మండల కేంద్రంతోపాటు, పెద్దమునగల్‌చేడ్, చిన్నమునగల్‌చేడ్, బలీదుపల్లి, కాటవరం, కన్మనూరు, శాఖాపూర్, గుడిబండ, పొన్నకల్, రాచాల, కందూరు తదితర గ్రామాల్లో శుక్రవారం బీఆర్‌ఎస్ పార్టీ శ్రేణులు గ్రామాల్లోని ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం నుంచి వచ్చిన సంక్షేమ పథకాలను వివరిస్తూ కారుగుర్తుకు ఓటు వేయాలని కోరారు.